సూర్య 18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 07, మార్చి 2025 పేజీలు - 8

# అభివృద్ధికి సహకరిస్తాం : సీఎం రేవంత్



హాలియా, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ హాలియా మండల పరిధిలోని చింతగూడెం గ్రామం పారిశ్రామికవేత్త బైరెడ్డి కోటిరెడ్డి మర్యాదపూర్వకంగా సీఎం రేవంత్ రెడ్డి నీ కలవడం జరిగినది. నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై కాంగ్రెస్ నాయకులు పెద్దలు జానారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బైరెడ్డి కోటిరెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బైరెడ్డి కోటిరెడ్డి తమ సొంత గ్రామం అనుముల మండల్ చింతగూడెం గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని బై రెడ్డి కోటిరెడ్డి తెలియజేశారు.

# సొంతింటి కలకోసం పేదల ఎదురుచూపులు

## – సీతారాంపురంలో అసంపూర్తిగా డబుల్‌బెడ్ రూం ఇండ్లు
## – స్లాబ్ దశలో నిలిచిన పనులు
## – నిర్మాణాలు పూర్తిచేసి పంపిణీ చేయాలని పేదల వేడుకోలు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః పేదోడి సొంతంటి కల ఏళ్లు కలగానే మిగులుతోంది. ప్రభుత్వాలు మారుతున్నా పేదలను పట్టించు కోవడంలేదు. మండలంలోని సీతారాంపురం గ్రామంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయాంలో చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు మధ్యలో నిలిచిపోయాయి. 2017 మే నెలలో రూ. 1.57 కోట్ల వ్యయంతో చేపట్టిన 25 డబుల్‌బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలకు అప్పటి మంత్రి జగదీష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. 2018లో ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఏడేళ్లు కావస్తున్నా కేవలం 10 ఇండ్ల నిర్మాణాలు మాత్రమే 70 శాతం పూర్తయ్యాయి. మరో 15 ఇండ్ల నిర్మాణాలు ఫిల్లర్లు,స్లాబ్ లెవల్‌లో ఆగిపోయాయి. ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు ముగ్గురు కాంట్రాక్టర్లు మారారు. వారికి గిట్టుబాటు కాకపోవడ, సమయానికి నిధులు విడుదల కాకపోవడంతో నిర్మాణాలు మధ్యలోనే వదిలి వెళ్లారు.

**పశువుల కొట్టాలకు నిలయంగా ఇండ్లు**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి 15నెలలు అవుతున్నా డబుల్‌బెడ్‌రూం ఇండ్ల వైపు చూడలేదు. ఇక అసంపూర్తిగా ఉన్న ఇండ్లను కొందరు రైతులు పశువుల కొట్టాలుగా ఉపయోగించుకుంటున్నారు. మరికొన్ని ఇండ్లు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. ఇండ్ల చుట్టూ ప్రహారీ,మరుగుదొడ్లు,సిసి రోడ్లు,డ్రైనేజీలు నిర్మించాల్సి ఉంది. విద్యుత్ సరఫరా ఇవ్వాల్సి ఉంది. ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి వసతులు కల్పించే సరికి ఇంకా ఏన్నేళ్లు పడుతుందోనని నిరుపేద కుటుంబాలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకవెళ్లి అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



**ఇండ్లకు నిధులు కేటాయించి పనులు పూర్తిచేయాలి**
**– సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్**

సీతారాంపురంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్లు అసంపూర్తిగానే ఉన్నాయి. ప్రభుత్వాలు మారిన పేద ళ్లను పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించి అసంపూర్తిగా ఉన్న ఇండ్లకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయించి అర్హులైన పేదులకు పంపిణీ చేయాలి.

**ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి**
**– బైరు చంద్రయ్య, సీతారాంపురం**

డబుల్‌బె డ్ రూం ఇండ్ల పంపిణీ కోసం ఆరే ళ్లుగా ఎదురుచూస్తున్నాం. ఇల్లు లేక గుడిసెలో బతుకున్నాం. గుడిసెలోకి విషసర్పాలు సంచరి స్తుండటంతో భయంగా గడుపుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణాలను పూర్తిచేసి పేదలకు పంపిణీ చేయాలి.

# గోవర్ధనగిరి ధారి అలంకారంలో స్వామివారు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గురువారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా 6వ రోజు ఉదయం గోవర్ధనగిరి ధారి అలంకారములో దర్శనమిచ్చిన స్వామి వారు తిరువీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు. లోక కల్యాణం కోసం స్వామివారు వివిధ అవతారాలు ఎత్తారని అర్చకులు ఉపదేశించారు. ప్రత్యేకంగా తెప్పించిన పూలతో స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వజ్ర వైఢూర్యాల ధరించిన స్వామివారు ఆలయ తిరువీధులో ఊరేగుతూ దగదగ మెరిసిపోయారు. ఈ వేడుకలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి, ఆలయ ఈవో ఏ.భాస్కరరావు, డీఈవో దోర్బల భాస్కర్ శర్మ, ఏఈఓలు గజివెలి రమేష్ బాబు, రఘు, భక్తులు పాల్గొని తరించారు.

**విశిష్టత :** పరమాత్మ శ్రీకృష్ణ అవతారంలో బృందావనములో ఎన్నో లీలలను దర్శింపచేసినాడు. ఒకనాడు బృందావనములోని గోపకులందరు మేఘాది పతి అయిన ఇంద్రుడిని పూజిస్తే వర్షములు పడునని, తద్వారా గోవులకు గాసము లభించునని ఇంద్ర పూజ చేయడం ప్రారంభించారు. శ్రీకృష్ణుడు ఇంద్ర పూజను నిరాకరించి గోవర్ధన పర్వతమును పూజించమని చెప్పెను. దానికి కోపగించిన ఇంద్రుడు, కుంభ ద్రోణ వర్షమును కురిపించ సాగేను. ఇంద్రుని గర్వాన్ని అనచుటకై శ్రీకృష్ణుడు తన చిటికెన వేలుతో గోవర్ధన పర్వతాన్ని ఎత్తి గోవులను, గోపాలకులను రక్షించెను. శ్రీకృష్ణ పరమాత్మ లీలా విషయమును గ్రహించిన ఇంద్రుడు గర్వాన్ని వదిలి గోవిందా: ఇతి లోకేత్వామ్ గోస్య భువిమానవా: అని గోవింద అను నామమును శ్రీకృష్ణునికి బిరుదుగా ఇచ్చి ఉపక్రమించెను. శ్రీ స్వామి వారు గోవర్ధన గిరిధారిగా భక్తులకు దర్శన భాగ్యం కలిగించుచు సర్వజగద్రక్షకుడను తానేనని తన లీల వైభవమును దర్శింపజేయుట ఎంతో ప్రత్యేకమైన ఉన్నది. సాయంకాలము ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు, అర్చకులు, పారాయనీకులు, యజ్ఞాచార్యులు స్వామి వారు సింహ వాహన శేవలో అలంకరించి తిరువీధులలో అత్యంత వైభవముగా ఊరేగించినారు.

# ఇంటర్ పరీక్షల్లో ఏలాంటి తప్పులు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జిల్లా బ్యూరో**

ఇంటర్ పరీక్షల సందర్భంగా ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రగతి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవర్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రగతి జూనియర్ కళాశాలకు కేటాయించిన విద్యార్థులు, గురువారం పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటిండెంట్‌తో అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఇంటర్ విద్యా శాఖ అధికారులు, చీఫ్ సూపరింటిండెంట్లు, డిపార్టుమెంటల్ అధికారులతో కోరారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.



# పరీక్ష సెంటర్లను అడిషనల్ కలెక్టర్ తనిఖీ



కోదాడ, మేజర్‌న్యూస్ : ఇంటర్ పరీక్షలలో భాగంగా రెండవ రోజు గురువారం జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు కేఆర్ జూనియర్ కళాశాలలో జరుగుతున్న పరీక్ష సెంటర్లను తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాటు జరగకుండా చూడాలని పరీక్ష సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్ వెంట ఆర్డీఓ సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్ తదితరులు ఉన్నారు.

# రాజపేట మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

### - విధుల్లో నిర్లక్ష్యం వహించిన మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్‌కి షాకోజ్ నోటీస్

### - విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచన





రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. రోగులను అడిగి వైద్య సదుపాయాలపై ఆరా తీశారు, రోగులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఆసుపత్రిలో శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని ఎంపీడీవోకు సూచించారు. అనంతరం బొందుగుల గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించరు. కమలమ్మ అనే గర్భిణి ఆంటీ డి ఇంజక్షన్ ఇవ్వాలని అక్కడి మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ కోరగా ఆమె ప్రైవేట్ ఆసుపత్రిలో తీసుకోవాలని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈనెల 4వ తేదీ నుండి 6వ తేదీ వరకు పిఓ అధికారు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా సెలవులలో ఉండడం పట్ల కలెక్టర్ మిడ్ వేల్ హెల్త్ ప్రొవైడర్ మానసకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల సందర్శించి పదవ తరగతి విద్యార్థులు రాస్తున్న ప్రీ ఫైనల్ పరీక్షలను పరిశీలించి, విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించి. ఉన్నత స్థాయికి చేరుకోవాలని సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తాసిల్దార్ వెంకటేశ్వర రెడ్డి, ఎంపీడీవో నాగవేణి, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని చోల్లేడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు వనం లింగయ్య కూతురు వివాహం గురువారం మండల కేంద్రంలోనీ మహలక్ష్మీ ఫంక్షనల్ హాల్ జరుగగా మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం, గుండ్లోరి గూడెం తాజా మాజీ ఉప సర్పంచ్ జంగిలి సాంబయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మారగోని అంజయ్య, చండూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎరుకొండ శ్రీనివాస్,ఈద శరత్ బాబు,బేరి గురుపాదం, రడం నర్సింహ, దండు యాదయ్య, శిర్గమాల్ల హరిబాబు తది తరులు పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి నివాళులర్పించిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొరటికల్ గ్రామం మాజీ ఎంపీటీసీ మిర్యాల బీరప్ప తల్లి మిర్యాల భక్కమ్మ అనారోగ్య కారణాలతో మరణించారు. విషయం తెలుసుకొన్న మునుగోడు మాజీ ఎంఎల్ఏ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గురువారం బక్కమ్మ పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి మనోధైర్యం కల్పించారు.అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం, తాజా మాజీ సర్పంచ్ వల్లూరి పద్మ లింగయ్య,ఉప సర్పంచ్ ఏళ్లంకి యాదగిరి, సీనియర్ నాయకులు మారగోని అంజయ్య, పోలగోని సైదులు, ఏరుకొండ శ్రీనివాస్,బొడ్డు నర్సింహ,ఈద శరత్ బాబు,బెరి గురుపాదం,ఐతరాజు శ్రీశైలం తది తరులు పాల్గొన్నారు.

# పదోతరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ బుక్‌లెట్ పంపిణీ

### అనంతారం జడ్పీ స్కూల్‌లో బుక్‌లెట్ ఆవిష్కరించిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

భువనగిరి, మేజర్‌న్యూస్ : మండలంలోని అనంతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్, ఎస్,కె ఫౌండేషన్ అధినేత, సామాజికవేత్త డా॥ ర్యాకల శ్రీనివాస్ సౌజన్యంతో ప్రస్తుతం పదోతరగతి చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు కోసం "స్టూడెంట్ మిత్ర (కెరియర్ గైడెన్స్ బుక్లెట్)" అనే ఒక పుస్తకాన్ని రూపొందించి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం పదోతరగతి చదువుతున్న విద్యార్థులు, పదవ తరగతి పరీక్షలు రాసి, పదిపూర్తిచేసిన వెంటనే చదివే ఉన్నత చదువుల కొరకు, ప్రతి విషయాన్ని క్లుప్తంగా బుక్లోట్లో పొందుపరిచిందని ఆయన తెలిపారు. పదోతరగతి విద్యార్థుల కోసం రూపొందించబడిన కెరీర్ గైడెన్స్, బుక్‌లెట్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భువనగిరి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న వారందరికీ ఈ బుక్లెట్లను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సిహెచ్ రంగరాజన్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పి లావణ్య, ఆర్ ఎస్ కే ఫౌండేషన్ సభ్యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### డిఎస్పి బిక్షపతి రావు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : విద్యార్థి దశ నుండే చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి స్నేహితులను ఏర్పరచుకోవాలని దేవరకొండ డిఎస్పి బిక్షపతి రావు విద్యార్థులకు సూచించారు. గురువారం ఆయన మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్ చెడు వ్యసనాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రస్తుతం సమాజాన్ని మత్తు గంజాయి పీడిస్తుందని యువత అతి సులభంగా వాటికి ఆకర్షితులై భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని వారు తెలిపారు. మత్తు పదార్థాలు గంజాయి తీసుకుంటే తర్వాత జరిగే పరిణామాల గురించి విద్యార్థులకు వివరించారు. ప్రస్తుత సోషల్ మీడియా ప్రపంచంలో స్మార్ట్ ఫోన్ల కారణంగా యువత చెడు వ్యసనాలకు ఆకర్షితులవుతున్నారని చదువుకునే వయసులో ఫోన్లకు దూరంగా ఉండి పుస్తకాలతో కుస్తీ పట్టాలన్నారు. భవిష్యత్తును నిర్ణయించుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మునగాల కృష్ణారెడ్డి, ఇన్స్పెక్టర్ సామ్యా నాయక్, విద్యాధికారి బిట్టు శ్రీనివాస్, కళా శ్రీనివాస్, మాస బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# అడ్వకేట్ జటంగి కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ప్రముఖ న్యాయవాది జటంగి వెంకటేశ్వర్లు దశదిన కర్మకు మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి హాజరై వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలోని వారి నివాసంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో మాజీ జడ్‌పిటిసి జీడీ బిక్షం, డప్కు మల్లయ్య, రావిశెట్టి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# పేద వృద్ధ మహిళలకు చీరల పంపిణీ

చివ్వెంల, మేజర్‌న్యూస్ ః ఆత్మకూర్(ఎస్) మండల పరిధిలోని ఏపూరు గ్రామంలో స్థానిక సంఘం కాపరి పాస్టర్ రెవ.డా.పంది మార్కు నీతి సూర్యుడు ప్రార్థన మందిరం నందు ఈనెల 4, 5, 6 తేదీలలో జరిగే స్వస్థత మహాసభలలో రెండవ రోజు సభలో వంటెపాక యాదయ్య అనసూర్య జ్ఞాపకార్థంగా వారి అల్లుడు కూతురు పాల్వాయి అజయ్‌రాణిలు ఇరవై మంది పేద వృద్ధ మహిళలకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ రాష్ట్ర నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్, హెప్సెబా, కోయి కోయి పాటల రచయిత మీసాల గుర్రప్ప, సూర్యాపేట నియోజక వర్గ పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు డాక్టర్ జలగం జేమ్స్, చివ్వెంల పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు రెవ గుగులోతు బాలాజీ నాయక్, బానోత్ సుధాకర్, రెవ పి.వి. బోయాజ్, రెవ. జిల్లా శాంసన్, రెవ. జిల్లా శాంతికుమార్, పాస్టర్ బాకీ సుధీర్, రెవ.బల్లెం జీవప్రకాష్, పాస్టర్ బోనగిరి స్టిఫెన్, పాస్టర్ మామిడి క్రిస్టోఫర్, పవన్, ప్రవీణ్ పాల్గొన్నారు.



# చిలకలగూడా పోలీస్ స్టేషన్ పరిధి మద్యం మత్తులో స్నేహితుల మధ్య ఘర్షణ.. ఒకరు మృతి




సీతాఫలమండి, మేజర్ న్యూస్: మద్యం మత్తులో స్నేహితుల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు మృతి చెందిన ఘటన చిలకలగూడా పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్అనుదీప్ తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ మహ్మద్గూడ, శ్రీనివాస్ నగర్ ప్రాంతాలకు చెందిన పాస్టం నగేష్, నర్సింగ్, శబరి, సాయికిరణ్లు స్నేహితులు. శుభకార్యాలలో బ్యాండ్ వాయించే నగేష్ (25) కు భార్య ఊర్వశి, కుమార్తెలు ఉన్నారు. ఈ నెల 5 వ తేదీన బ్యాండ్ బృందంతో కలిసి మల్కాజ్గిరి వెల్లిన నగేష్ తిరిగి సాయంత్రం 6 గంటలకు ఇంటికి చేరుకున్నాడు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి మహ్మద్గూడలోని ఓ ఫంక్షన్కు వెళ్లి రాత్రి 9 గంటలకు వచ్చాడు. అదే సమయంలో స్నేహితుల నుంచి ఫోన్ రావడంతో పది నిమిషాల్లో వస్తానని చెప్పి బయటకు వెళ్లాడు. స్నేహితులు నగేష్, నర్సింగ్, శబరి, సాయికిరణ్లు రాత్రి 9.30 గంటలకు పార్సిగుట్టలోని ఓ వైన్ షాపులో మద్యం సేవించారు. మహమ్మద్గూడలోని ముత్యాలమ్మ ఆలయం వద్దకు వచ్చి మద్యంతో పాటు గంజాయి సేవించారు. ఈ క్రమంలో పచ్చబొట్టు వ్యవహారంపై నగేష్, శబరిల గొడవ జరగడంతో నర్సింగ్ కలుగజేసుకున్నాడు. ఈ నేపథ్యంలో క్షణికావేశానికి గురైన నర్సింగ్ అందుబాటులో ఉన్న కర్రతో నగేష్పై దాడి చేశాడు. తల, ముఖంపై విచక్షణ రహితంగా కొట్టడంతో నగేష్ తీవ్ర రక్తపుగాయాలతో కిందపడిపోయాడు. పరిస్థితి గమనించిన శబరి, సాయికిరణ్లు అపస్మా రకస్థితిలో పడున్న నగేష్ను సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. అర్ధరాత్రి దాటిన తరువాత సమాచారం అందుకున్న మృతుని కుటుంబస భ్యులు గాంధీ ఆసుపత్రికి వెళ్లి విగతజీవిగా పడున్న నగేష్ను చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించి, మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. మృతుడు నగేష్ తండ్రి యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని, నిందితుడు నర్సింగ్తో పాటు మిత్రులు శబరి, సాయికిరణ్లను ఆదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని చిలకలగూడా ఇన్స్పెక్టర అనుదీప్ తెలిపారు.

# ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకోండి : ఆకుల సతీష్








నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి కోమటికుంటలో వాసవి కన్స్ట్రక్షన్ 8, 9 బ్లాక్ ఎఫ్టిఎల్, బఫర్ జోన్లో అక్రమ నిర్మాణాలపై కొత్తగా వచ్చిన ఉన్నత స్థాయి అధికారులు ఎఫ్ టి ఎల్ మ్యాపుల నందు డాటను వక్రీకరించి, తప్పుడు రిపోర్ట్ కలెక్టర్ కార్యాలయంలో సమర్పించడంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, వాసవి, అధికారులపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ వాసవి కన్స్ట్రక్షన్ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికార దుర్వినియోగం చేస్తూ చెరువు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లో ఆక్రమించుకొని, అక్రమ నిర్మాణాలపై పోలీస్ కేసులు నమోదు చేయడం 8,9 బ్లాక్లందు నిర్మాణాలు చేపట్టొద్దని కలెక్టర్ పూర్తి వాస్తవాలతో ఎఫ్ టి ఎల్ పై ఉత్తర్వుల ప్రకారం చర్యలు తీసుకోవచ్చని కోర్టు ఉత్తర్వుల ఉన్నందున దీన్ని ఆసరాగా చేసుకుని వాసవి కన్స్ట్రక్షన్ లాభం చేకూర్చడానికి 2019లో మ్యాప్స్ ఎఫ్.టి.ఎల్ కోఆర్డినేట్స్ మారుస్తూ, 2023లో ఇరిగేషన్ ఆఫీస్ కార్యాలయం కోసం తయారుచేసిన మ్యాప్ ని జతపరుస్తూ కలెక్టర్ కార్యాలయానికి సమర్పించడం చూస్తేనే, ఇరిగేషన్ అధికారులు 2023లో జరిగిన జాయింట్ సర్వే రిపోర్ట్ కి (ఏప్రిల్, సెప్టెంబర్) విరుద్ధంగా ఇవ్వడంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, సంబంధిత అధికారులపై, వాసవి కన్స్ట్రక్షన్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణమే వాసవి కన్స్ట్రక్షన్ 8, 9 బ్లాక్ పై చట్టరీత్యా చర్యలు తీసుకొని చెరువును పునరుద్ధరించి ప్రజా అవసరాలకు వినియోగించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, అరుణ్ రావు, మాధవరావు, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## వోల్వో ఈసీ 380డీఎల్ యు.హెచ్.ఆర్ హై-రీచ్ ఎక్స్కవేటర్ను హైదరాబాద్లోని యునైటెడ్ సా సర్వీసెస్కు అందచేత



జీడిమెట్ల మేజర్ న్యూస్ : వోల్వో కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్ (వోల్వో సిఈ) హైదరాబాద్లోని జీడిమెట్లలో యునైటెడ్ సా సర్వీసెస్ (యూఎ స్ ఎస్)కి హై-రీచ్ డెమోలిషన్ ఎక్స్కవేటర్ ఈసీ 380డీఎల్ యు.హెచ్.ఆర్ ను అందజేసింది. వోల్వో కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్ ఎత్తైన, అత్యంత అధునాతనమైన హై-రీచ్ కూల్చివేత యంత్రంగా ఈసీ 380డీఎల్ యు.హెచ్.ఆర్ ద్వారా కచ్చితత్వం, స్థిరత్వం, మెరుగైన ఆపరేటర్ భద్రతతో డిమాండ్ ఉన్న ప్రాజెక్టులలో వినియోగించుకునేలా తయారు చేశారు. ఈ కార్యక్రమంలో వోల్వో కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్, ఇండియా, సౌత్ అండ్ వెస్ట్ మార్కెట్ ఏరియా హెడ్ సాను జార్జ్, యునైటెడ్ సా సర్వీసెస్ ప్రతినిధి ఎస్ఎన్ వినోద్ కుమార్, ఇండియన్ డెమోలిషన్ అసోసియేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ మోహన్ రామ నాథన్, ప్రముఖ స్ట్రక్చరల్ కన్సల్టెంట్ జాకీ అహ్మద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వోల్వో కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్ (సిఈ) ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ డిమిట్రోవ్ కృష్ణన్ మాట్లాడుతూ 380డీఎల్ యు.హెచ్.ఆర్ హై-రీచ్ డెమోలిషన్ ఎక్స్కవేటర్ కూల్చివేత పరిశ్రమలో భద్రత, సామర్థ్యం కోసం కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. ప్రతి అడుగులోనూ భద్రతకు ప్రాధాన్యత ఇస్తూనే, ఆధునిక కూల్చివేత పెరుగు తున్న డిమాండ్లను తీర్చడానికి వ్యాపారాలను శక్తివంతం చేసే పరిష్కారాలను అందించేందుకు వోల్వో కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్ అంకితభావంతో ఉందని వివరించారు. ఇండియన్ డెమోలిషన్ అసోసియేషన్ (ఐడిఏ) వ్యవస్థాపక ఛైర్మన్ మోహన్ రామనాథన్ మాట్లాడుతూ హై-రీచ్ డెమోలిషన్ ఎక్స్కవేటర్లను స్వీకరించడం మా పరిశ్రమకు ఒక ముఖ్యమైన ముందడుగు అని అన్నారు. సురక్షిత మైన, మరింత స్థిరమైన భవిష్యత్తు కోసం ఇటువం టి వినూత్న యంత్రాలను స్వీకరించడం చాలా అవసరమని వివరించారు. యునై టెడ్ సా సర్వీసెస్ ప్రతినిధి ఎస్ఎన్ వినోద్ కుమార్ మాట్లాడుతూ మా తాజా ప్రాజెక్ట్ కోసం ఈసీ380డీఎల్ యు.హెచ్. ఆర్ హై-రీచ్ డెమోలిషన్ ఎక్స్కవే టర్ను విని యోగించేందుకు వోల్వో కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్తో భాగస్వామ్యం చేసుకున్నందుకు సంతోషిస్తున్నామని అన్నారు. ఇది భారతదేశంలో నియంత్రిత కూల్చివేతకు గేమ్-ఛేంజర్ అని వ్యాఖ్యానించారు.

## ఫార్మా రైతులకు ఇచ్చి పట్టాలకు కబ్జా భూములు చూపించాలి



కందుకూరు, మేజర్న్యూస్ ( మార్చి 06): ఫార్మా సిటీలో భూములు కోల్పోయిన రైతులకు ఇచ్చిన పట్టాలకు కబ్జా చూపించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ ఆకులమైలారం గ్రామశాఖ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికి తిరిగి సమస్యలపై సర్వే నిర్వహించారు. గ్రామంలో అనేక మంది నిరుపేదలకు ఇళ్లు లేవని, రేషన్కార్డులు, పెన్షన్లు, జిరో కరెంట్ బిల్లులు, ఫార్మా ఇళ్ల స్థలాలు, పీవోటి భూములు సమస్యలు సర్వే దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఇండ్ల మధ్యన రోడ్లపై మురుగు నీరు పారుతుందని, పంచాయతీ కార్యదర్శి ద్వారా సమస్య పరిష్కరించే విధంగా కృషి చేసినట్లు తెలిపారు. గ్రామాలలో సమస్యలను పరిష్కరించకపోతే సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దుబ్బాక రాంచందర్, శాఖ కార్యదర్శి నోముల నర్సింహ, సభ్యులు గుండు మహేందర్, అచ్చున శివయ్య, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్ళికి జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్ రూ.21వేల ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్న్యూస్ (మార్చి 06): కడ్తాల్ మండలం మైసిగండి గ్రామానికి చెందిన కేతావత్ నీలా రెడ్యా దంపతుల కుమార్తె అశ్విని వివాహం గురువారం నిర్వహించగా ఈ కార్యక్రమాన్ని కడ్తాల్ మాజీ జడ్పిటిసి, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నీల, రెడ్యానాయక్ దంపతుల కుమార్తె అశ్విని వివాహానికి 21వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు పట్టుచీరను కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్, హరిచంద్ నాయక్, మాజీ ఎంపీటీసీలు సక్రి, ప్రియా రమేష్, మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు, నాయకులు రవి, రాజా, శ్రీను, గోపాల్ ,రాజశేఖర్,బిక్కు, మల్లేష్, హిరా, రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరకాస్తుల రెగ్యులైజేషన్కు ఈనెల 31 తుది గడువు – ఎంపిడిఓ కుసుమమాధురి



ఆమనగల్లు, మేజర్న్యూస్ (మార్చి 06):అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొని 2020లో వెయ్యి రూపాయల రుసుము చెల్లించి ఎల్ఆర్ఎస్కు దరకాస్తు చేసుకున్న వారందరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించినట్లు ఆమనగల్లు మండలపరిషత్ అభివృద్ధి అధికారిణి కుసుమమాధూరి తెలిపారు. దరకాస్తు దారుడు ఎల్ఆర్ఎస్ కింద 25శాతం రాయితీ రుసుము చెల్లించి అనధికార లేఅవుట్లలోని తమ ప్లాట్లను ఈనెల 31 లోగా రెగ్యులరైజ్ చేసుకోవాలని ఆమె కోరారు. ఈ మేరకు గురువారం ఎంపిడిఓ సంబంధిత వివరాలను వెల్లడిస్తూ ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలంతా సద్వినీయోగం చేసుకోవాలని కోరారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 06): తుక్కుగూడలో పర్యటనకు వచ్చిన మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించిన జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, కాంగ్రెస్ నాయకులు.

## బిజెపి శ్రేణులు విజయోత్సవ ర్యాలీ



మోతే, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో నూతనంగా జరిగిన ఉపాధ్యాయ మరియు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ పోటీ చేసిన బిజెపి నాయకులు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డి మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్కా కొమురయ్య ఘన విజయం సాధించిన సందర్భంగా మోతే మండల బిజెపి అధ్యక్షులు ముకేశంకర్ ఆధ్వర్యంలో మండల పరిధిలో విజయోత్సవ ర్యాలీ జరిగింది.ఇట్టి కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కౌన్సిల్ నంబర్ బానోత్ శ్రీను నాయక్, మైనంపాటి శ్రీనివాస్ రెడ్డి, మల్సూర్ నాయక్, పెరుగు మధు, సాయిధనాయక్, నాగం వెంకటేశ్వర్లు, రాంచంద్రయ్య, బానోత్ వెంకన్న, పాలకుర్తి శ్రీకాంత్, శ్రీకాంత్ కూడలి, దర్మా రెడ్డి, వెంకట్ రెడ్డి, జిల్లా, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఈరటి వెంకటమ్మ - యాదయ్య కుమారుడు శివ యాదవ్ - నాగలక్ష్మీ వివాహ మహెూత్సవ వేడుకల్లో భాగంగా మాల్ శ్రీపురం సుమతి ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ మహెూత్సవ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, జిల్లా నాయకులు అంగరేకుల గోవర్ధన్, మాజీ జడ్పీటీసీ హరినాయక్, మాజీ వైస్ ఎంపీపీ యాదయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే సహాయం మరువలేనిది

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూరు మండలం నాంచారి పేట గ్రామానికి చెందిన భవాని అనే విద్యార్థిని కి లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ఉన్నత విద్య అభ్యసించడం కోసం రెండు సంవత్సరాలు క్రితం ఆర్థిక సహాయం అందజేయగా ఆ విద్యార్థిని లండన్‌లో మాస్టర్ ఎంబిఏ పూర్తి చేసుకొని గురువారం యాదగిరిగుట్టలో బీర్ల అయిలయ్యని మర్యాదపూర్వకంగా కలసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది.



## మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లును అమలు చేయాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కోదాడ మండలం భూపేష్ భవన్‌లో సదస్సును గురువారం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి దేవర మల్లీశ్వరి మాట్లాడుతూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టడం జరిగింది కానీ, ఇంతవరకు అమలుకు నోచుకోలేదు అని, ఎలక్షన్ల సందర్భంగా 33% రిజర్వేషన్ ఆమోదిచిన రెండుసార్లు ఆమోదించినప్పటికీ, ఇంతవరకు అమలుకు నోచుకోలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల మీద అత్యాచారాలకి అఘాయిత్యాలు పాల్పడుతున్నా,ఫాస్ట్ ట్రాక్కోర్టు ద్వారా మహిళలకు తక్షణమే న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల కార్యదర్శి సట్టుఅంజమ్మ సట్టు పార్వతి అనసూయ అచ్చమ్మ ఏ.లక్ష్మి, వి.సంధ్య ఎస్ కే రహిమ బుల్లెమ్మ సవేరా రజని లక్ష్మి తదితరులు పాల్గొనడం జరిగింది.

## అనురాగ్‌లో "క్రియేటివ్ కార్నివాల్ టాలెంట్ హంట్ నిర్వహణ






కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రాష్ట్ర ప్రభుత్వం ఐటీ శాఖ పరిధిలోని టాస్క్ ఆధ్వర్యంలో" క్లిక్ టాక్స్ "సంస్థ సహకారంతో నృత్యం, నటన, యానిమేషన్, ఫిలిం మేకింగ్, ఫోటోగ్రఫీ తదితర అంశాలలో విద్యార్థులలోని సృజనాత్మక కళలను గుర్తించే విధంగా పర్యావరణ కాలుష్యం డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా, బాల కార్మిక వ్యవస్థ లాంటి సంఘ వ్యతిరేక అంశాలలో అనేక ప్రదర్శనలను ప్రదర్శించారు. ఫోటోగ్రఫీ,షార్ట్ ఫిలిం మేకింగ్ లలో మహిళల రక్షణ అంశాలలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను నాటకాల రూపంలో ప్రదర్శించారు. పాటలు పాడటం,నృత్య ప్రదర్శన,నటన తదితరాలను కళాత్మకంగా ప్రదర్శించి అలరించారు.ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన వారికి బహుమతులతో పాటుగా ప్రశంస పత్రాలను అందిస్తామన్నారు.వీరిని రాష్ట్రస్థాయి ప్రదర్శనలకు ఎంపిక చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ కుమార్, "క్లిక్ టాక్స్ "సంస్థ మేనేజర్ శ్రీ ఆర్య కళాశాల యాజమాన్యం ప్రతినిధులు జైపాల్ రెడ్డి, పాండురంగా ప్రసాద్ రావు, భూపతిరావు, వివిధ విభాగాల అధిపతులు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని కళాశాల టిపిఓ సాగర్ పర్యవేక్షించారు.

## విద్యార్థులు భయాందోళనలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలి

### జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి

### ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని పరిశీలించిన రెవెన్యూ అదనపు కలెక్టర్



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఇంటర్మీడియట్, మొదటి, రెండవ సంవత్సరంలో విద్యార్థు భయాందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి విద్యార్థులకు సూచించారు. గురువారం యాదగిరిగుట్ట మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆలేరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్ష నిర్వహణను ఆయన సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. విద్యార్థులు భయందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష వ్రాయలన్నారు. విద్యార్థులు పరీక్షకు ఎంతమంది హాజరయ్యారని సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు.పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు, తాగునీటి వసతి, మెడికల్ సిబ్బంది యొక్క పనితీరును పరిశీలించారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున మెడికల్ సిబ్బంది ఎక్కువ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించి పరీక్ష పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, బీజేపీ చీకటి రాజకీయలతోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం

### మహమ్మద్ రఫీఉద్దీన్ గౌరీ తాహెర్



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఇటీవల జరిగిన టీచర్స్, గ్రాడ్యువేట్ ఎన్నికల్లో బీజేపీ గెలవడం బీజేపీ, బిఆర్ఎస్ చీకటి రాజకీయలతోనే జరిగింది. కాంగ్రెస్ ఓటు బ్యాంకు ఎక్కడా చెక్కు చెదరలేదు. గత పదేళ్ళలో బిఆర్ఎస్ చేసిన అడ్డగోలు అవినీతితో కేసీఆర్ కుటుంబం అనేక కేసులలో ఉంది. దీంతో క్విడ్ ప్రో కో పద్ధతిన బిఆర్ఎస్ బీజేపీలు వారి వారి లాభాల కోసం పని చేస్తున్నాయి. గత పార్లమెంట్ ఎన్నికల ముందు నుంచే ఈ ఒప్పందాలు అమలు అవుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికలలో కూడా బిఆర్ఎస్ పూర్తిగా లోపాయకారి ఒప్పందంతో బీజేపీకి మద్దతు ఇవ్వడం వల్లనే బీజేపీ 8 సీట్లు గెలిచింది. అందులో భాగంగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ 22 మంది ఆ ప్రాంతంలో ఎమ్మెల్యేలు ఉన్న కూడా పోటీకి దూరంగా ఉండి బీజేపీని గెలిపించింది. ఇది తాత్కాలిక విజయమే ఈ ఎన్నికలకు రాబోయే ఎన్నికలకు ఏమి సంబంధం ఉండదు. కుమ్మక్కు రాజకీయాలతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపి గెలిచింది కాంగ్రెస్ ఓటు బ్యాంకు చెక్కు చెదరలేదు బిఆర్ఎస్, బీజేపీ స్వలాభాల కోసమే పనిచేస్తున్నాయి బీజేపీకి ఇది తాత్కాలిక విజయమే.

# నాణ్యమైన వైద్యం అందించవలసిన బాధ్యత డాక్టర్లదే


## బొంతుగుల గ్రామంలోని ఆరోగ్య సిబ్బంది మానసకు షోకస్ నోటీసు

### జిల్లా కలెక్టర్ హనుమంతు రావు



భువనగిరి, మేజర్‌న్యూస్ : వివిధ రోగాలతో ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు డాక్టర్లు, సిబ్బంది మెరుగైన వైద్యం అందించవలసిన బాధ్యత డాక్టర్లపై ఉంటుందని,జిల్లా కలెక్టర్ హనుమంతు రావు ఆదేశించారు గురువారం రాజాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్‌లు సిబ్బంది విధులకు సమయానికి ఆస్పత్రికి చేరుకొని రోగులకు నాణ్యమైన వైద్యం అందించి తమ విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అక్కడ ఉన్న పేషెంట్లను పలకరిస్తూ వసతులు ఎలా ఉన్నాయని పేషెంట్లు అడిగి తెలుసుకున్నారు. వైద్యం సమయానికి అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హాస్పిటల్‌లో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపీడీఓ ను ఆదేశించారు.ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్‌కి వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న అన్ని సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని డబ్బులు వృదా చేసుకోకుండా వినియోగించుకోవాలన్నారు. తదుపరి కమలమ్మ అనే గర్భవతి కి రాజాపేట ఆసుపత్రి నుండి జిల్లా ఆసుపత్రికి పంపిస్తే విషయం విధితమే కాగా అక్కడ సిబ్బంది, వచ్చిన పేషెంట్ పై దురుసుగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం రాజాపేట మండలం బొందుగుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించారు. ఈ సందర్భంగా పది పరీక్షలకు మరో 15 రోజుల సమయం మాత్రమే ఉందని, ప్రాధాన్యత కలిగిన అంశాలపై పట్టు సాధించే దిశగా నిరంతర సాధన చేయాలన్నారు.ఏదేని సబ్జెక్టులో వెనుకంజలో ఉన్న విద్యార్థులు ఈ 15 రోజుల్లో మరింత కష్టపడితే తప్పకుండా ఉత్తీర్ణులవుతారని ప్రీఫైనల్ పరీక్షలు ఎలా వ్రాస్తున్నారని ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు రాస్తున్న పరీక్షలను స్వయంగా పరిశీలించి విద్యార్థులు వ్రాసిన తప్పులను సరిదిద్ది అర్థమయ్యే రీతిలో చెప్పారు. విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి ఇష్టంతో చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించవచ్చని అన్నారు. పదవ తరగతి అనేది చదువులో మొదటి మెట్టు అని అన్నారు.తదుపరి ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుని లతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతూ విద్యార్థులకు మంచి వాతావరణంలో నాణ్యమైన విద్య అందించడానికి కృషి చేయాలని, వెనుకబడిన విద్యార్థులకు స్పెషల్ తరగతులు నిర్వహించి, గణితం, ఫిజిక్స్ సబ్జెక్టుల పై ఎక్కువ శ్రద్ధ పెట్టేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల జ్ఞాపకశక్తిని పెంచే విధంగా చూడాలన్నారు. పరీక్షలు దగ్గరకు వస్తున్నందున విద్యార్థులు పరీక్షలకు ముందు ఒకటికి రెండు సార్లు చదివి వ్రాస్తూ ప్రాక్టీస్ చేయాలని, మంచి మార్కులు సాధించి తలిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం బొందుగుల గ్రామంలోని పల్లె దావఖానను ఆకస్మికంగా సందర్శించిన తనిఖీ నిర్వహించి పరిసరాల పరిశుభ్రత కచ్చితంగా పాటించి గ్రామాన్ని అభివృద్ధికి తోడ్పాటును అందించాలని సూచించారు. అనంతరం ఈ సందర్భంగా హాజరు, ఓ.పి రిజిస్టర్‌లను పరిశీలించి, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న మానస పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీసు జారీ చేశారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎవరిని సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణం



భువనగిరి, మేజర్‌న్యూస్ : శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం ఫాల్గుణ మాసం శుక్ల పక్షం శిశిర ఋతువు సప్తమి గురువారం మార్చి 7 తేదీ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్ప మాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో అష్టలక్ష్మి మండపంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం.స్వామివారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది.అప్పుడు సుమారు 450 కిలోల అన్నప్రసాదాన్ని, లడ్డు, వడ, తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. వేదమంత్రోచ్చారణలతో అర్చించి కర్పూరమంగళ హారతులు సమర్పించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు శ్రీవారిని నయనానందకరంగా దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# వాలీబాల్ టోర్నమెంట్ కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బాలునాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రంలో ఈ నేల 10న చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే దేవరకొండ డివిజన్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కరపత్రాన్ని బుధవారం ఎమ్మెల్యే బాలునాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బాలునాయక్‌ను టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ఆహ్వానించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, మాజీ ఎంపీపీ కొండురు భవానిపవన్ కుమార్, సంజీవరెడ్డి, యాది గౌడు, అంగిరేకుల గోవర్ధన్, హరిలాల్‌నాయక్, సదానందం, గుణమోని కొండలు యాదవ్, కురుమేడు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చిక్కొండ సాయిరాం, ప్రెస్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్వకేట్ జటంగి వెంకటేశ్వర్లు యాదవ్ మృతి బాధాకరం

## కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్



మోతే, మేజర్‌న్యూస్ : చివ్వెంల మండలం వట్టి ఖమ్మంపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జటంగి వెంకటేశ్వర్లు యాదవ్ మృతి బాధాకరమని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం వట్టి కాంపౌండ్ గ్రామంలో వెంకటేశ్వర్లు యాదవ్ పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాయర్ జటంగి వెంకటేశ్వర్లు మృతి సూర్యాపేట ప్రాంత ప్రజలకు తీరనిలోటు అని ఆయన అన్నారు. జటంగి వెంకటేశ్వర్లు ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ప్రార్థించారు. జటంగి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట మోతే మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులు, మాజీ ఎంపీపీ బడుగుల శ్రీనివాస్ యాదవ్, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మట్టి పెల్లి రాము, రాఘవపురం మాజీ సర్పంచ్ గుండాల గంగులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన కంకణాల వెంకటరెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని పలు వివాహ శుభ కార్యాలలో పాల్గొని నూతన వధూవరులను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంక రెడ్డి ఆశీర్వదించారు. బిఆర్ఎస్ నాయకులు నిరంజన్, చందర్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యానాయక్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. జైపాల్ నాయక్ తదితరులు ఉన్నారు.

# మహిళలు విపత్కర పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోవాలి

## అంబేద్కర్ వర్సిటీ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.జి. పుష్పా చక్రపాణి,

## ఫిట్ ఇండియాలో భాగంగా అంబేద్కర్ వర్సిటీ లో..కిక్ బాక్సింగ్ ఫెడరేషన్ అవగాహన కార్యక్రమం





హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర యువజన వ్యవహారాలు –క్రీడల మంత్రిత్వ శాఖ, యూజీసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగానిర్వహిస్తున్న ఫిట్ ఇండియాలో మహిళల క్రీడా వారోత్సవాల్లో భాగంగా డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో వాకో ఇండియా, కిక్ బాక్సింగ్ ఫెడరేషన్ సంయుక్తంగా కిక్ బాక్సింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.జి. పుష్పా చక్రపాణి ముఖ్య అతిథిగా పాల్గొని స్త్రీలు, బాలికలకు : హక్కులు, సమానత్వం, సాధికారత అనే అంశంపై ప్రసంగించారు. ఆమే మాట్లాడుతూ మహిళలు, బాలికలకు సమాజంలో హక్కులు, సమానత్వం, సాధికారత చాలా అవసరమన్నారు. మహిళలు అన్ని రంగాల్లో సమాన భాగస్వామ్యం కలిగి ఉండాలని, వారి హక్కులను గౌరవించాలని, శారీరకంగా, మానసికంగా,వేధింపులకు గురిచేయరాదని పేర్కొన్నారు.ప్రజా స్వామ్య పార్లమెంటరీ వ్యవస్థలో మహిళలు చురుకుగా పాల్గొనాలని పిలువునిచ్చారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఎల్వీకే రెడ్డి మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో కిక్ బాక్సింగ్ లో బంగారు పతక విజేతగా నిలిచిన ప్రవీణ్ కుమార్ డా. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ విద్యార్థి కావడం, ఇదే వేదికపై ప్రవీణ్ కుమార్ ను సన్మానించడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు సి. రామాంజనేయులు; ప్రధాన కార్యదర్శి ఎం. మహిపాల్, కోచ్ సురేష్ పాటిల్, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో దేశం పాల్గొన్న 10 మంది క్రీడాకారులు, యూజీసీ డెబ్ అఫైర్స్ డైరెక్టర్ ప్రొ. పల్లవీ కాబ్డే, విశ్వవిద్యాలయ మహిళా విభాగ ఇంచార్జ్ డైరెక్టర్ ప్రొ. మేరీ సునంద; డా. కె.శ్రీదేవి, డా. రజనీ, డా. ప్రమీలా కేతావత్, విశ్వవిద్యాలయ మహిళా ఉద్యోగులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌లో ఘనంగా సుమన్ తల్వార్ లెజెండ్రి కప్ 2025 కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు

- విజేతలకు సర్టిఫికెట్లు, షీల్డ్‌లు అందజేసిన సినీ నటుడు సుమన్
- ఆత్మీయ అతిథిగా పాల్గొన్న కొలిశెట్టి సంజయ్‌కుమార్
- సంజయ్‌కుమార్‌కు టోర్నమెంట్ జ్ఞాపికను అందజేసిన సుమన్
- మార్షల్ ఆర్ట్స్‌లో ప్రతి ఒక్కరు నైపుణ్యత సాధించాలి : కొలిశెట్టి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసుమన్ తల్వార్ లెజెండ్రి కప్ 2025 తెలంగాణ స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు ఎల్బీనగర్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో వద్ద ఫౌండర్ చైర్మన్ ఇస్కా అండ్ విఎన్‌కెఎ టోర్నమెంట్ డైరెక్టర్ వి. నరేందర్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సనీ నటుడు, కరాటే బ్లాక్ బెల్ట్ సుమన్ తల్వార్ హాజరై గెలుపొందిన విధ్యార్థులకు సర్టిఫికెట్లు, షీల్డ్స్, సుమన్ తల్వార్ లెజెండ్రి కప్ 2025 అందించారు. కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా హాజరైన స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు కొలిశెట్టి సంజయ్‌కుమార్ ను నటుడు సుమన్, టోర్నమెంట్ డైరెక్టర్‌నరేందర్ లు శాలువా కప్పి టోర్నమెంట్ జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ నేటి తరాల మెరుగైన జీవితం కోసం, రేపటి తరాల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి విధ్యార్థి ప్రతి రోజు ఉదయం కాసేపు యోగ, కరాటే (మార్షల్ ఆర్స్ట్ ) లో నైపుణ్యత సాదించాల్సిన అవసరం ఉందన్నారు. యోగా ద్వారా ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత చేకూరుతుందని, మార్షల్ ఆర్ట్ ్ష ద్వారా శారీరక ధృఢత్వంతో పాటు ఆత్మ రక్షణకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉండడం ద్వారా మనం ఎంచుకున్న గోల్స్ ను సాధించగలుగుతామని సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. గత 30 సంవత్సరాలుగా నరేందర్ ఆధ్వర్యంలో వేల మంది విధ్యార్థులు మార్షల్ ఆర్ట్స్ లో నైపుణ్యత సాదించడం హర్షణీయమని, దేశ విదేశాల్లో నిర్వహించిన మార్షల్ ఆర్స్ట పోటీలలో విఎన్‌కెఎ విధ్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారని గుర్తు చేశారు. స్టేడియంలో సుమన్ తల్వార్ లెజెండ్రి 2025 కప్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించి



నందుకు నరేందర్, ఇస్కా సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యకరమంలో భారత్ సేవా సహకార ఫోరం ఫౌండర్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్, కరాటే రాజు, కొత్త కురుమ శివకుమార్, వారుణ్ డెవలపర్స్ సిఎండి రమేష్ నాయుడు, క్రియేటివ్ విజువలైజర్, మల్టీ మీడియా ప్రొఫెషనల్ సిహెచ్. శ్రీనివాస్, ఛీఫ్ ఆర్గనైజర్స్ ఎం. నర్సింగ్, కె. గణేష్, వి. సంతప్‌కుమార్, వివిధ పాఠశాలల విధ్యార్థులు పాల్గొన్నారు.

# సిమెంట్ బార్కెట్స్‌ను తొలగించండి






హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ లోని హైవే కాలనీలో జీహెచ్‌ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి పర్యటించి కాలనీలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై సైకిల్ ట్రాక్ అని వేసి కాలనీలోకి రాకుండా చాలా ఇబ్బందికరంగా మారిన సైకిల్ ట్రాక్ లైన్, ఫుట్ పాత్ పై పెడుతున్న దెబ్బల, తోపుడుబండ్ల వలన చాలా ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో పాటు రోడ్డుపై ఉన్న బిల్లింగ్ లకు ఎలాంటి పార్కింగ్ స్థలం లేకపోవడం కారణంగా వాహనాలు రోడ్డు పైనే పార్క్ చేయడంతో పాటు కాలనీకి రావడానికి చాలా ఇబ్బందిగా ఉందని తెలియజేశారు. రోడ్డు పైన నిర్మించిన సైకిల్ ట్రాక్ వలన రోడ్డుపై ట్రాఫిక్ జామే తప్ప ఎలాంటి లాభం లేదన్నారు. సరైన పార్కింగ్ లేని బిల్డింగ్ లో షా హౌస్ హోటల్, రెస్టారెంట్లు, లాడ్జిలు, వ్యాపారస్తుల షాపులకు వచ్చే కస్టమర్లకు సరైన పార్కింగ్ స్థలం లేకపోవడంతో రోడ్డుపైన పార్క్ చేస్తున్నారు. కాబట్టి వెంటనే సంబంధిత ట్రాఫిక్ పోలీస్, జిహెచ్ఎంసి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాలనీలో ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన భూగర్భ డ్రైనేజీ లైన్లు కూడా నూతనంగా నిర్మించుకుందామని తొందరలోనే సమస్యను పరిష్కరించుకుందామని వారు తెలియజేసిన కాలనీలోని మిగతా సమస్యలు కూడా దిశలవారీగా కృషి చేసుకుందామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు విజయ్ భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకట్ యాదవ్, రవి, హరీష్ రెడ్డి, సాగర్ రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ శుభకార్యానికి హాజరు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానము, అడ్డిక్మెట్ ఆలయ అర్చకులు తూప్రాణి లక్షణాచార్యులు వివాహ మహోత్సవానికి అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి , రీజినల్ జాయింట్ కమిషనర్ ఇంచార్జ దేవదాయ శాఖ రామకృష్ణారావు హాజరై శుభాకాంక్షలు తెలిపారు .వీరు ఇరువురు 2017 లో విడుదలైన జీ.వో 577 ఆలయ అర్చక, ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కొరకై ఎంతో కృషి చేశారని జే.ఏ.సీ. ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాండూరి కృష్ణమాచారి గుర్తు చేశారు. అర్చక, ఉద్యోగులు సర్వదా కృతజ్ఞులమని వారి రుణం తీర్చుకోలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు కొడకండ్ల శ్రీధర్ ఆచార్యులు, కార్య నిర్వహణ అధికారి పి.లక్ష్మారెడ్డి, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ పి. ప్రభాకర్ రావు , పరాశరం రవీంద్ర ఆచార్యులు కన్వీనర్ జే ఏ.సీ., అగ్నిహోత్ర చంద్రశేఖర్ శర్మ, వర్కింగ్ ప్రెసిడెంట్, గ్రేటర్ అధ్యక్షులు బండారి జగపతి తదితరులు పాల్గొన్నారు

# మార్చ్ 8న ఆప్ రాష్ట్ర కార్యాలయంలో ఇఫ్తార్ విందు

## - ఆప్ మైనారిటీ విభాగం రాష్ట్ర నాయకులూ అఫ్జల్ సలీం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మార్చ్ 8 న ఆప్ రాష్ట్ర కార్యాలయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నామని ఆప్ మైనారిటీ విభాగం రాష్ట్ర నాయకులూ ఆఫ్జల్ సలీం తెలిపారు. లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో గురువారం జరిగిన విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ .. ముస్లిం సోదరులంతా ఉపవాసాలు చేసేవారితోపాటు కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలవారు పాల్గొనటానికి ఈ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో మతతత్వ విద్వేషపూరిత చర్యలు సర్వసాధారణం అవుతున్న ఇలాంటి సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ శాఖ ఇఫ్తార్ విందు నిర్వహించడం ఆదర్శప్రాయమైన ఉదాహరణ అని అభివర్ణించారు. మత సామరస్యాన్ని బలోపేతం చేయడంలో చాలా దోహదపడే గొప్ప ఇఫ్తార్ విందు లో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఆప్ మహిళా విభాగం నాయకురాలు నర్సింగ్ యమునా గౌడ్, డాక్టర్స్ విభాగం నాయకురాలు లక్ష్య నాయుడు, మైనారిటీ విభాగం నాయకులూ అజీమ్ బేగ్, షాబాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రయ విక్రయాలు లేక వెల వెల పోతున్న రిజిస్ట్రేషన్ కార్యాలయం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ లో క్రయ విక్రయాలు లేక రిజిస్ట్రేషన్ కార్యాలయం వెలవెలబోతోంది. యల్.ఆర్.యస్ ఉంటేనే రిజిస్ట్రేషన్ జరుగుతుందని ఆన్ లైన్ లో చూపించడం వలన రిజిస్ట్రేషన్ లు జరుగడంలేదు. యల్.ఆర్.యస్ దరఖాస్తు చేసుకొని 75 శాతం డబ్బులు కట్టి ఉంటేనే రిజిస్ట్రేషన్ లు జరుగుతాయని ఆన్ లైన్ లో చూపిస్తుందని క్రయ విక్రయాదారులు అయోమయంలో పడ్డారు. ఒకవేళ కొనుగోలు చేసిన ప్లాటు ఏఫ్.టి.యల్ ఉందా, బఫర్ జోన్ లో ఉందా, కాలువలో ఉందా కూడ తెలియదు. ఒకవేళ కొన్న తదుపరి ప్రోసీడింగ్ ఆర్డర్ రానిచో విక్రయదారుడు నగదు తిరిగి ఇస్తాడని చాలామంది అనుమానపడుతున్నారు. ఈ విషయమై సంబంధిత జిహెచ్ఎంసి అధికారులు ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చినచో రిజిస్ట్రేషన్లు జరిగే అవకాశం ఉంది. లేనిచో క్రయవిక్రయాలు పడిపోయే అవకాశం ఉన్నందున తక్షణమే స్పష్టమైన హామీ ఇవ్వాలని వినియోగదారులు కోరుకుంటున్నారు.

# మోడల్ స్కూల్ ప్రవేశాలకు చివరి అవకాశం



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని అనాజీపురం ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రవేశాలకు దరఖాస్తు చేసుకొనుటకు ఈనెల 10వ తేది వరకు మాత్రమే అవకాశం కలదని పాఠశాల ప్రిన్సిపాల్ కోడి లింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకొనుటకు దగ్గరలోని ఇంటర్‌నెట్ సెంటర్‌లో ్ఖజ్ఞ్ఝఝ్చుఝుట.ఛిజజ.జౌ౮.జీ ద్వారా ఆన్‌లైన్ చేయించుకోవాలని కోరారు. వివరాలకు నేరుగా పాఠశాలలో గాని మొబైల్ 9989636205, 7981046143 లో గాని సంప్రదించాలని తెలిపారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ విజయోత్సవ సంబరాలు

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మక్క కొమరయ్య, ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా చిన్నమలై అంజిరెడ్డిల ఘన విజయం సాధించడం పట్ల బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి పిలుపు మేరకు గురువారం మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు నిర్వహించిన విజయోవత్సవ సంబరాల్లో బిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ బిజెపి కంచుకోగా మారిందన్నారు. మోదీ విధానాలకు ఉపాధ్యాయులు, మేధావులు, పట్టభద్రులు పట్టం కట్టారని అన్నారు. కాంగ్రెస్ పతనానికి ఈ విజయమే నాంది అని కాంగ్రెస్ ప్రజా వ్యతిరేకతకు నిదర్శనం ఈ విజయమన్నారు. బిజెపి శ్రేణులు బాణా సంచా కాల్చి, స్వీట్స్ పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు నర్సింగ్ అంజయ్య, జిల్లా నాయకులు పోకల వెంకటేశ్వర్లు, మేకల వెంకటేశ్వర్లు, రామినేని కృష్ణయ్య, చిత్తలూరి సోమయ్య, శోభారెడ్డి, అనంతు గురవయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, నర్సింగ్ నాగసైదులు, బుడిగ వెంకన్న, మండవ సత్యం, సిద్ధు, బొమ్మ బాలకృష్ణ, రాజునాయక్ పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ జడ్‌పిటిసి సైదిరెడ్డి జన్మదిన వేడుకలు

హుజూర్‌నగ ర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మండలంలోని అమరవరం గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, మాజీ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి జన్మదిన వేడుక లు గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జగదీష్‌రెడ్డి సైదిరెడ్డికి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో మంచి పదవులు అనుభవించాలని సైదిరెడ్డిని ఆశ్వీరదించారు.కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షులు కట్టా సతీష్,నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్ బేత శివారెడ్డి, వెట్ట యల్లయ్య యాదవ్,బుడిగె సతీష్‌గౌడ్,నరాలశెట్టి గోపి నాయుడు,బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నవోదయ విద్యాలయ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో సర్వేనెం 57లో అన్ని హంగులతో ప్రభుత్వం 20 ఎకరాలలో నూతనంగా నిర్మించదలచిన యంగ్ ఇండియా రెసిడెన్సియల్ స్కూల్ నిర్మాణ స్థలాన్ని,టెండర్ ప్రక్రియ, నవోదయ విద్యాలయం కొరకు 30 ఎకరాల స్థలాన్ని గురువారం జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ నిర్మాణానికి అనువైన పరిస్థితులు,అనుకూల వాతావరణం పరిశీలించారు.టిడబ్ల్యూఐడిసి ఇంజనీర్ అధికారి రమేష్‌ను సమగ్ర వివరాలతో నివేదిక పంపాలని,రెసిడెన్షియల్ స్కూల్‌కు మంచి రహదారి నిర్మాణానికి వివరాలు పంపాలని ఈఈ రమేష్‌కు తెలిపారు.నవోదయ విద్యాలయానికి 30 ఎకరాల స్థల సేకరణ పనులు జరుగుతున్నాయని యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ పనులు టెండర్ ప్రక్రియలో ఉన్నదని,రెసిడెన్షియల్ స్కూల్‌కు గడ్డిపల్లి నుండి పొలాల మధ్యలో ఉన్న రోడ్డును అలాగే చిన్నగారకుంట తండా నుండి ఉన్న రోడ్డును కలెక్టర్ రెవిన్యూ అధికారులతో కలసి పరిశీలించారు.కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీనివాసులు,తహసీల్దార్ కవిత,సర్వేయర్ భాస్కర్, ఆర్ఐ రాంబాబు,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అందుబాటులో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః పేద ప్రజలకు అందు బాటులో టాటా ఏఐఏ లైఫ్ మైక్రో ఇన్సూరెన్స్ అందుబాటులో ఉంటుందని కోదాడ బ్రాంచ్ మేనేజర్ పొలిశెట్టి సైదులు అన్నారు. మండల కేంద్రానికి చెందిన ప్రధాని వెంకమ్మ ఇటీవల అనారోగ్యం కారణంతో చనిపోవడంతో ఆమెకు టాటా లైఫ్ ఇన్సూరెన్స్ నామిని అయినా కుమార్తె సరితకు గురువారం మేనేజర్ సైదులు రూ.2 లక్షల చెక్కును అందచేశారు.

# అభివృద్ధి పనులపై మరోమారు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మార్క్

## – హుజూర్‌నగర్ కోదాడ నియోజకవర్గాల్లో వివిధ అభివృద్ధి పనులకు రూ.49 కోట్ల 59 లక్షలు మంజూరు

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః హుజూర్‌నగర్, కోదాడలో నియోజకవర్గాల్లో చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనుల్లో భాగంగా రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు రూ.49 కోట్ల 59 లక్షలను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.నియోజకవర్గ పరిధిలోని గరిడేపల్లి మండ లంలోని గడ్డిపల్లి నుండి యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల వరకు రూ.20 కోట్లతో డబుల్‌రోడ్డు, హుజూర్‌నగర్ – చిలుకూరు మార్గ మధ్యలో నిర్మించతలపెట్టిన యంగ్ ఇండియా రెసిడె న్షియల్ పాఠశాల వరకు రూ.10 కోట్లతో డబుల్‌రోడ్డు నిర్మాణం, హుజూర్‌నగర్‌లోని రాజీవ్ గాంధీ జంక్షన్ నుండి ఫణిగిరిగుట్ట హౌసింగ్ కాలనీ వరకు రూ.6.50 కోట్లతో రహదారి అభివృద్ధి, నీటిపారుదల డివిజన్ కార్యాలయానికి రూ.7.99 కోట్లు, కోదాడలో నిర్మించతలపెట్టిన నీటిపారుదల సూపరిండెంట్ ఇంజనీర్ సర్కిల్ కార్యాలయానికి రూ.5.10 కోట్ల నిధులను మంజూరు చేయించారు. మరోమారు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుజూర్‌నగర్,కోదాడ నియోజకవర్గ అభివృద్ధిపై మార్క్ చూపించారు.

# ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలి

## – విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## – జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. గురువారం మున్సిపాలిటి పరిధిలో ఎల్‌ఆర్‌ఎస్ కింద దర ఖాస్తు చేసుకున్న లేఅవుట్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లేఅవుట్‌లో రోడ్లు,విద్యుత్, పార్కు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాంబాబు మాట్లాడుతూ మున్సిపాలిటీలో పన్నుల వసూలుపై శ్రద్ద పెట్టి వసూలు చేయాలని, వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా ప్రణాళికలు సిద్దం చేసుకోవాలని అధికారులకు సూచించారు.


***పదవతరగతి ఫలితాల్లో జిల్లాను అగ్రస్థానంలో ఉంచాలి***

పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల వంట గదిని అదనపు కలెక్టర్ రాంబాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పదవతరగతి విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకుని జిల్లాను అగ్రస్థానంలో ఉంచేందుకు ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి స్టడీ మెటిరియల్ పంపించామని తెలిపారు. పదవతరగతి విద్యార్థులు ప్రీఫైనల్ పరీక్షలు రాస్తున్న హాల్‌ను పరిశీలించి వచ్చే వార్షిక పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాసరెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి శివ, మైనార్టీ పాఠశాల ప్రిన్సిపల్ రె హానా, వార్డెన్ మోమినా, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# లోక్ ఆదాలత్ సభ్యుల నియామకం

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః ఈ నెల 8వ తేదీన స్థానిక న్యాయ స్థానాల ప్రాంగణంలో జరగనున్న జాతీయ మెగా లోక్‌ఆదాలత్‌కు సభ్యులను నియమిస్తూ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ శ్యాంశ్రీ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. రెండవ అదనపు జిల్లా న్యాయస్థాన బెంచి ప్రిసైడింగ్ అధికారిగా రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ శ్యాంశ్రీ , సభ్యులుగా చక్రాల వెంకటేశ్వర్లు, షేక్ సైదాహుస్సేన్, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు బెంచ్‌కు ప్రిసైడింగ్ అధికారిగా సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్,సభ్యులుగా కాల్వ శ్రీనివాసరావు, చరగాని యాదగిరి, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బెంచ్‌కు ప్రిసైడింగ్ అధికారిగా జూనియర్ సివిల్ జడ్జి భవ్యశ్రీ, సభ్యులుగా కుక్కడపు బాలకృష్ణ, కమతం నాగార్జున వ్యవహరిస్తారని ఆమె ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. లోక్ ఆదాలత్ విజయవంతం చేయడానికి సభ్యులు కృషి చేయాలని ఆమె కోరారు.

## రాష్ట్ర స్థాయి చేతి వ్రాత పోటీల్లో 180 అవార్డులను సాధించిన విద్యాశ్రీ హైస్కూల్ విద్యార్థులు




అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః చేతి వ్రాత రాష్ట్ర స్థాయి పోటీల్లో జియాగూడలోని విద్యాశ్రీ హైస్కూల్ విద్యార్థులుఉ 180 అవార్డులను అందుకున్నారని,ఈ అవార్డులు తమ పాఠశాలకే ఎంతో గర్వంగా నిలిచిందని విద్యాశ్రీ పాఠశాల చైర్మన్ శ్యామ్ వేరా తెలిపారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పూర్తి వివరాలను వెల్లడించారు. ఇటీవల అక్షర హ్యాండ్ రైటింగ్ అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలో, వివిధ స్కూళ్ళనుంచి సుమారు 12వేల మంది విద్యార్థులు చేతి వ్రాత పోటీలో పాల్గొన్నారని ఆయన చెప్పారు. ఈ పోటీలో 180 మంది విద్యార్థులు గెలిచారని,వీరందరికి ఈనెల 8వ తేదిన మధ్యాహ్నం 2.00 గంటలకు స్కూల్ ఆడిటోరియంలో అక్షర్ హ్యాండ్‌రైటింగ్ అకాడమి వారి తరపున సర్టిఫికేట్లు, మెడల్స్‌లను బహకరిస్తారని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుల్సుంపురా డివిజన్ ఏ.సి.పి. మహ్మద్ మునావర్,కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ నాయకుడు కిరణ్ తదితరులు పాల్గొంటున్నట్లు ఆయన చెప్పారు.

## ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : చలసాని భారతి ఆధ్వర్యంలో ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ పదోవ వార్షికోత్సవ వేడుకలతో పాటు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించను న్నట్లు ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫౌండర్ చలసాని భారతి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నిజాంపేట్ సప్తపది గార్డెన్స్ నందు నేడు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీమతి నిజాంపేట్ కార్యక్రమం, గేమ్స్, గ్రౌండ్ తంబోలా అలాగే మహిళలకు ఉచిత ఆరోగ్య, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలందరూ ఉచితంగా పాల్గొని విజయవంతం చేయాలని చలసాని భారతి కోరారు.



: పలువురు ఆత్మీయ కుటుంబ సభ్యుల వివాహాలకు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి గురువారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.....

**మేజర్ న్యూస్ దుందిగల్**

సూర్య



# నల్లగొండ జిల్లాలో ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ వాహనం ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీ



నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా ప్రజలకు కల్తీ రహిత ఆహార పదార్థాలను అందించడమే లక్ష్యం కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం కలెక్టర్ అదనపు కలెక్టర్ నల్లగొండ జిల్లాలో "ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్"ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథులుగా హాజరై, వాహనాన్ని ప్రారంభించారు. ఈ వాహనం ప్రారంభించే ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకు ఆహార భద్రత పై అవగాహన కల్పించడం, ఆహారంలో కల్తీని గుర్తించే విధానాలను ప్రజలకు అందించడం, అలాగే క్వాలిటీ ఫుడ్ వినియోగంపై ప్రజలను చైతన్యవంతులను చేయడం.

**ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ ముఖ్య ఉద్దేశాలు**

- ఆహార నాణ్యత తనిఖీ : రహదారి పక్కన ఉన్న చిన్న వ్యాపారస్తులు, హోటళ్లలో అమ్ముతున్న ఆహార నాణ్యతను పరిశీలించడం.
- కల్తీ ఆహారాన్ని గుర్తించడం: ప్రాథమిక స్థాయిలో ఆహార పదార్థాలలో కల్తీ ఉందో లేదో పరీక్షలు నిర్వహించడం.

**సాధారణ ప్రజలకు అవగాహన**

- వినియోగదారులకు ఫుడ్ సేఫ్టీపై అవగాహన కల్పించడం, కల్తీ ఆహారం తీసుకోవడం వల్ల కలిగే అనారోగ్య సమస్యలను వివరించడం.
- వ్యాపారులకు మార్గదర్శకాలు: హోటల్ యజమానులు, టిఫిన్ సెంటర్లు, ఇతర ఆహార ఉత్పత్తి చేసే వారు పాటించాల్సిన నిబంధనలను తెలియజేయడం. ఈ వాహనం ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆహార భద్రత పై అవగాహన కల్పిస్తుంది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "నల్లగొండ జిల్లా ప్రజలు ఆరోగ్యంగా ఉండటానికి, కల్తీ రహిత ఆహారం అందుబాటులో ఉండేందుకు ఈ వాహనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ప్రజలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు. అలాగే జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కమిషనర్ వి. జ్యోతిర్మయి తెలంగాణ ఫుడ్ సేఫ్టీ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ కమిషనర్,తెలంగాణ ఆదేశాల మేరకు ఈ వాహనాన్ని నల్గొండ జిల్లాలో కేటాయించారని, ఈ వాహనం ద్వారా స్థానికంగా తక్షణ పరీక్షలు నిర్వహించి, ఆహార నాణ్యతను నిర్ధారించేందుకు ఉపయోగపడుతుందని, సురక్షితమైన ఆహార పదార్థాలను ప్రజలకు అందించడానికి, వారిలో ఆహార కల్తీల పట్ల అవగాహన చైతన్యం కల్పించడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారి పి. స్వాతి, ఫుడ్ సేఫ్టీ అధికారి శివ శంకర్ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రభాకర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

## కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న సినీ నటి అంజలి, నటుడు శ్రీనివాస్ రెడ్డి






భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని కనుముక్కల గ్రామంలోని శ్రీ శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 22వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవం ఆలయ నిర్మాణ కర్త, చైర్మన్, మాజీ జెడ్పిటిసి కోట మల్లారెడ్డి పుష్పలత, ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ప్రముఖ సినీనటి అంజలి, నటుడు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు భక్తులు భక్తి భావాలను అలవర్చుకోవాలని అన్నారు. అనంతరము భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు పాక నరసింహ యాదవ్, అధ్యక్షులు కోట అంజిరెడ్డి, గట్టు పాండురంగారెడ్డి, రంగ మధు, నూకల లింగస్వామి యాదవ్, కోట భూపాల్ రెడ్డి, మట్టిపల్లి ఐలయ్య యాదవ్, వేణుగోపాల చారి, మంచాల నవీన్, నెలికంటి లింగస్వామి యాదవ్, దిలీప్, సత్తిరెడ్డి, కోట చంద్రారెడ్డి, వెంకటేష్, పురుషోత్తం రెడ్డి, లత, మంజుల, భార్గవి, పారిజాత తదితరులు పాల్గొన్నారు.





# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు




నేరడుగోమ్ము, మేజర్‌న్యూస్ : నేరడుగోమ్ము మండల కేంద్రానికి చెందిన నాయిని లక్ష్మీ - వెంకట్ రెడ్డిల కుమార్తె (దివ్య) వివాహ మహోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం చిలమర్రి (సంజీవని ట్రస్ట్ దగ్గర) ప్రేమ్ గార్డెన్‌లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన నేరడుగొమ్ము కాంగ్రెస్ సీనియర్ నాయకులు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గిరి యాదయ్య గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయిని విజయ్ రెడ్డి, పల్స శంకరయ్య గౌడ్, జెల్ల వెంకన్న గౌడ్, ముక్క మల్ల శ్రీనయ్య గౌడ్, గిరి ఈదయ్య గౌడ్, గిరి ప్రభాకర్ గౌడ్, ముడిగ వెంకటయ్య, అన్నెపురెడ్డి రవి, ఇంద్రకంటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలకు ఎన్నారై వితరణ

## 3 లక్షల 6 వేల రూ.లు ఇచ్చిన నారప రాజు లక్ష్మీనారాయణ పింగళి అమూల్య దంపతులు





కోదాడ, మేజర్‌న్యూస్ : ఆధ్యాత్మిక దాతృత్వాలు పుణ్య కార్యాలని కోదాడ రామాలయం ఆలయ కమిటీ చైర్మన్ నాగు బండి రంగా, అడ్లూరు శివాలయ గుడి నిర్వాహకులు పింగళి నర్సిరెడ్డి లు అన్నారు. బుధవారం కోదాడ పట్టణం పింగళి అమూల్య వీధికి చెందిన ఎన్నారై నారప రాజు లక్ష్మీనారాయణ పింగళి అమూల్య, కూతుర్లు హర్షిని, మేఘనలు కోదాడ రామాలయం అభివృద్ధికి 1 లక్ష,53 వేల రూపాయల విరాళాన్ని, అదేవిధంగా అడ్లూరులో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి1 లక్ష యాభై మూడు వేల రూపాయలు దేవాలయ నిర్వాహకులు పింగళి నర్సిరెడ్డికి గురువారం వారి మిత్రుల ద్వారా ఆలయ కమిటీ వారికి అందజేశారు. ఉన్నత విద్యలు అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉండి అమెరికాలో స్థిరపడి జన్మభూమి కోదాడకు ఏదో ఒకటి చేయాలని సంకల్పంతో దాచుకున్న డబ్బులను ఆలయానికి విరాళం అందజేసిన హర్షిని మేఘన అభినందనీయుల అని పలువురు కొనియాడారు. వారిని ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది ఆలయ అభివృద్ధికి భాగస్వాములు కావాలని కోరారు. అమెరికాలో స్థిరపడి తన సొంత పుట్టిన ఊరు కోదాడలోని దేవాలయాల అభివృద్ధికి తోడ్పడుతున్నందుకు ఆలయ నిర్వాహకులు సభ్యులు పట్టణ ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.